## కొమ్మినేని బాల త్రిపుర వాణి D/o వెంకయ్య గారు
## 1989 బ్యాచ్ 10 వ తరగతి

ప్రకృతి సోయగాల మధ్య కల్మషం లేని జనజీవనం సాగించే మనుషులు, మనసులు ఉన్న, ఒంగోలు చీరాల ప్రధాన రహదారికి రెండు కిలో మీటర్ల దూరంలో ప్రశాంతంగా ఉండే నా గ్రామం "చేకూరపాడు". ఆ గ్రామంలో మంచి మనసున్న పెద్దలు, దూరదృష్టితో పాఠశాల ఏర్పాటు చేయబడి దాదాపు 60 సంవత్సరాల నుండి ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపి, బంగారు భవిష్యత్తుతో కూడిన జీవితాలు ఇచ్చి మరియు ఇస్తున్న పాఠశాల "**శ్రీ వేణుగోపాల స్వామి ఓరియంటల్ ఉన్నత పాఠశాల**" అనే దేవాలయం.

ఆ గ్రామములో జన్మించిన నేను అదే పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగించటం నాకు గర్వకారణం. ఆనాటి గురువులు శ్రీ నరసింహారావు, శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీమతి సూర్యకుమారి, శ్రీ సుధాకర్, శ్రీ మునిరత్నం నాయుడు, శ్రీ సారంగపాణి, శ్రీ రామారావు, శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ సుబ్బారావు గార్లు లాంటి అంకిత భావం కలిగిన గురువులు అందించిన విద్యాభ్యాసం శ్లాఘనీయం. వీరితోపాటు మా తండ్రిగారైన కీర్తిశేషులు కొమ్మినేని వెంకయ్య గారు కూడా ఇదే పాఠశాలలో పనిచేసేవారు. మా తండ్రిగారు మరియు గురువులు అందించిన సహకారము మరువలేనిది. ముఖ్యంగా శ్రీ వెంకటేశ్వర్లు (Hindi) మాస్టర్ గారు హిందీ భాష బోధనతోపాటు జీవితం, జీవిత లక్ష్యాల గురించి ఇచ్చిన స్ఫూర్తి ఎంతో ఉన్నతమైనది. చిన్న వయసులో వారు ఇచ్చిన స్ఫూర్తి సందేశాలు, మా జీవితంలో లక్ష్యాలను చేరుకోవడంలో ఎంతో తోడ్పాటు ఇచ్చాయి.

నేటి సమాజంలో ఇంగ్లీషు ప్రాధాన్యత పెరిగినా కూడా పోటీని తట్టుకునే విధంగా ఆ రోజుల్లోనే ఇంగ్లీష్ భాషను బాగా శిక్షణ ఇచ్చిన శ్రీమతి సూర్య కుమారి గారు; ప్రాచీన భాష సంస్కృతం నందు శిక్షణ ఇచ్చి భాష పట్ల మంచి ప్రావీణ్యం పెంచి మమ్మల్ని తమ బిడ్డలుగా చూసే మా సుధాకర్ మాస్టారు శ్రీమతి రత్నక్క గార్లు; ప్రపంచ చరిత్ర, నాగరికత, భౌగోళికతల గురించి తనదైన శైలిలో బోధించడం ద్వారా ప్రపంచీకరణ స్వావలంబన పెంపొందించిన శ్రీ సుబ్బారావు మరియు శ్రీ నరసింహారావు గార్లు; జంతు శాస్త్రము, రసాయన శాస్త్రాల బోధన ద్వారా జరుగుతున్న పరిశోధనలు ఫలితాల పట్ల అవగాహన పెంపొందించిన శ్రీ వెంకటేశ్వరరావు గారు; ప్రపంచ అభివృద్ధిలో ముఖ్యమైన గణితం

బోధించడం ద్వారా నేటి ఆధునిక పరిస్థితులలో కూడా మేము పోటీపడే విధంగా బోధించిన శ్రీ రామా రావు గారు; మాతృభాష అయిన తెలుగును అత్యద్భుతంగా బోధించిన శ్రీ సారంగపాణి గారు; ఉపాధియేతర బృందం శ్రీ వద్దినేని శేషయ్య గారు, శ్రీ కొమ్మినేని రంగనాయకులు గారు, మా నాన్న గారైన కీ శే. కొమ్మినేని వెంకయ్య గారు, ప్యూను భాషా గారు, స్వీపర్ చందా గారు; ఈ ఉపాధ్యాయ మరియు ఉపాధియేతర బృందాన్ని, క్రీడలను విద్యార్థులకు ఉన్నతులుగా తీర్చిదిద్దటంలో అందరిని ప్రోత్సహించి ప్రతి ఒక్కరి అభ్యున్నతికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు శ్రీ గురవయ్య మాస్టారు గారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారములు.

గ్రామాల్లో బాలికలను ఆటల పోటీలకు పంపే విషయంలో ఇబ్బందులు ఉంటాయని భావించే ఆ రోజుల్లో అప్పటి వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ ఎన్ గోపాల్ రావు గారు మా నాన్న గారితో మాట్లాడి నన్ను మరియు మా చెల్లి భవానీకి శిక్షణ ఇచ్చి నన్ను జాతీయస్థాయిలో ఆడించటం ద్వారా జాతీయస్థాయిలో నాకు బంగారు పతకాలు సాధించే స్థాయికి శిక్షణ ఇచ్చి మా గ్రామాన్ని చేకూరపాడు కబడ్డీ క్రీడాకారుల గని అనే స్థాయికి తీసుకెళ్లిన శ్రీ గోపాల్ రావు గారికి సర్వదా కృతజ్ఞులం.



## కబడ్డీ ప్లేయర్ల కర్మాగారం చేకూరపాడు

వి. శ్రీలక్ష్మి

యం. శ్రీలక్ష్మి

రావిపాటి పుష్పవతి

యన్. గోపాలరావు (పి.ఇ.టి.)

కె. బాలత్రిపురవాణి

వి. పద్మావతి

యస్. అరుణ



ఆంధ్రజ్యోతి జులై 11, 1988 సోమవారం 6వ పేజీ 2ఎ

కర్నాటక రాష్ట్రంలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి బాలికల కబాడీ పోటీలలో ఆంధ్ర జట్టు తరపున పాల్గొన్న ప్రకాశం జిల్లా బాలికలు

-ఎం. శ్రీలక్ష్మి, | కె.బి.టి. వాణి, | బి. ఈశ్వరి

## బాలికల కబాడీ పోటీలలో 'ఆంధ్ర' ఛాంపియన్స్

ఒంగోలు, జులై 10— ఇటీవల కర్నాటక రాష్ట్రంలోని మంగుళూరులో జరిగిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాలికల కబాడీ పోటీలలో ఆంధ్ర జట్టు ఛాంపియన్ షిప్ సాధించి మన రాష్ట్రానికే పేరు తెచ్చింది.

ఈ జట్టులో ప్రకాశం జిల్లా నుంచి ముగ్గురు ప్రతినిధులు పాల్గొన్నారు. వారిలో ఎం. శ్రీలక్ష్మి, కె.బి.టి. వాణి, ఎస్.వి.ఎస్. ఓరియంటల్ హైస్కూలుకు చెందినవారు కాగా, చిరంజీవి బి. ఈశ్వరి ఒంగోలు సెయింట్ థెరిస్సా హైస్కూలు విద్యార్థిని.

శ్రీలక్ష్మి, వాణి గతంలో జిల్లా, రాష్ట్ర స్థాయి జట్టులలో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారని వ్యాయామోపాధ్యాయుడు శ్రీ నర్రా గోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆ స్ఫూర్తితో నేను పద్మావతి మహిళా యూనివర్సిటీ తిరుపతి నందు ఎలక్ట్రానిక్స్ లో డిప్లమో పూర్తిచేసి జీడిమెట్ల, హైదరాబాదులో సుహాసిని ఇంజనీరింగ్ కంపెనీ స్థాపించి గత 27 సంవత్సరాల నుంచి విజయవంతంగా నడుపుచూ, ఎంతోమందికి జీవనోపాధి కల్పిస్తూ ముందుకు సాగుతున్నాము.



# పారిశ్రామికులు

## కష్టమే పెట్టుబడి... సంస్థలకు అధిపతులు

## దంపతుల విజయం స్ఫూర్తిదాయకం

పనులు పర్యవేక్షిస్తున్న బాలత్రిపురవాణి

న్యూస్‌టుడే, జీడిమెట్ల

ఇట్లు

శ్రీమతి కొమ్మినేని  బాల త్రిపుర వాణి

ప్రొప్రైటర్  సుహాసిని ఇంజనీరింగ్ కంపెనీ

జీడిమెట్ల, హైదరాబాద్

తెలంగాణ